సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 7 జనవరి 2025 పేజీలు 8

## అడ్డంగా దొరికిన పుష్పరాజ్

### వైఎస్ఆర్ కాలనీలో 3100 టన్నుల బియ్యం పట్టివేత

**విజయవాడ బ్యూరో, జనవరి 06, మేజర్ న్యూస్ :** దొరకడమేంటి అనుకుంటున్నారా అవును మీరు విన్నది నిజమే పేదల బియ్యం అక్రమంగా రవాణా చేస్తూ పుష్పరాజ్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు.

మిగతా 2లో...

సూర్య ఎఫెక్ట్

# జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

- ఎస్సీ, బీసీల పిల్లలు చదువుకునే వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారు
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ
- మోపిదేవిలో ఎస్.ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్ ప్రారంభించిన మంత్రి సవిత, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**మోపిదేవి మేజర్ న్యూస్ :** ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ అన్నారు. సోమవారం మోపిదేవి బీసీ ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటరును మంత్రి సవితమ్మ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. పాఠశాల మొత్తం స్వయంగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ జగన్ నా ఎస్సీలు, నా బీసీలు అని ఓట్లు వేయించుకుని అదే ఎస్సీ, బీసీల పిల్లలు చదువుకునే వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ హాస్టళ్ళు కనీస మరమ్మతులకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పదిసార్లు సంక్షేమ హాస్టళ్ళపై సమీక్షలు నిర్వహించి, గత ఐదేళ్లలో జరిగిన దారుణ నిర్లక్ష్యంతో ఏర్పడిన సమస్యలు గుర్తించి, కార్పొరేట్ రెసిడెన్షియల్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ వసతి గృహాలు అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

మిగతా 2లో

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 06, మేజర్ న్యూస్ :** కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని... ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందాలు జరక్కుండా తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పశుసంవర్థక శాఖ కోడి పందాల నిషేధంపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందాలను నిషేధించడం జరిగిందన్నారు. ఈ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కోడి పందాలను నివారించేందుకు హైకోర్టు మార్గదర్శకాల మేరకు గ్రామ, మండల,

మిగతా 2లో...





## నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరం

వివరాలు 2 లో

(మొదటిపేజీ తరువాయి)



## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

డివిజన్ స్థాయిలో సంయుక్త తనిఖీల బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామస్థాయి బృందంలో వీఆర్వో, పోలీస్ కానిస్టేబుల్, పశుసంవర్థక శాఖ సిబ్బంది ఉంటారని.. మండలస్థాయి బృందంలో తహసీల్దార్, ఎస్హెచ్వో, మండల పశుసంవర్థక అధికారి ఉంటారన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయి బృందంలో ఆర్డీవో/సబ్ కలెక్టర్, డీఎస్పీ/ఏసీపీ, పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ బృందాలు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చట్టాల్లోని అంశాలను వివరించాలన్నారు. పందెం నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం నేరమేనని పేర్కొన్నారు. ఎక్కడా పందెం బరులు ఏర్పాటుకాకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని.. నిబంధనల మేరకు తహసీల్దార్లు, ఆర్డీవోలు వారి పరిధిలోని పంచాయతీలకు నోటిఫికేషన్లు జారీచేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పందాలు జరక్కుండా గట్టి నిఘా ఏర్పాటుచేసి, తనిఖీలను ముమ్మరం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**ఈ నెల 14 నుంచి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుంచి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. పశుసంవర్థక శాఖ.. జంతు సంరక్షణ సంఘాలు, రెవెన్యూ, విద్య, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ పక్షోత్సవాలు నిర్వహించాలని సూచించారు. పక్షోత్సవాల సందర్భంగా చర్చలు, నిపుణులతో ఇంటర్వ్యూలు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. జంతు సంక్షేమ చట్టాలు, నిబంధనలు తదితరాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో కైండ్‌నెస్ క్లబ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతోందని.. అధికారులు, సిబ్బంది కీలకభాగస్వామ్యంతో పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా పశుసంవర్థక అధికారి ఎం.హనుమంతరావు, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అడ్డంగా దొరికిన పుష్పరాజ్



**వివరాల్లోకి వెళితే..** వైఎస్ఆర్ కాలనీలో అక్రమ రేషన్ దందాపై **నేటి దినపత్రిక సూర్య**లో వరుస కథనాలతో అధికారుల్లో కదలిక మొదలైంది. వైఎస్ ఆర్ కాలనీపై పూర్తి నిఘా పెట్టారు. అయితే ఒక్క బియ్యం గింజ బయటకు పోకుండా ఎక్కడికక్కడ నిఘా పటిష్టం చేశారు. మరోవైపు వైఎస్ఆర్ కాలనీ నుంచి రేషన్ బియ్యాన్ని బయటకు పంపేందుకు సిద్ధమయ్యింది రేషన్ మాఫియా.. 245 బ్లాకు నుంచి బియ్యాన్ని వ్యాన్ లోకి ఎక్కించేశారు. తీరా సీన్ కట్ చేస్తే పోలీసులు ప్రత్యక్షమై 62 బస్తాలను పట్టుకుని నిందితులపై కేసు నమోదు చేశారు. అయితే 62 బస్తాల రేషన్ ఎక్కడనుంచి వచ్చింది ఏ రేషన్ కార్డు హోల్డర్లు ఇచ్చారు. దొరికిన రేషన్ ఎక్కడ ఎవరికి అమ్ముతున్నారో విచారణలో విచారిస్తే కాలనీలో రేషన్ దందాపై మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు





(మొదటిపేజీ తరువాయి)

వసతి గృహాల్లో ఇన్వర్టర్ సౌకర్యం కల్పించామన్నారు. అభివృద్ధికి, మరమ్మతులకు నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో వసతి గృహాలు నిర్మించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితం త్యా గం చేసిన ఎస్ఆర్ శంకరన్ స్ఫూర్తి విద్యార్థులకు అందించేందుకు కూటమి ప్రభుత్వం ఆయన పేరుతో రాష్ట్రంలో 104 రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్ట్ పట్ల ఆసక్తి పెంచటమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు కృతనిశ్చయంతో పని చేస్తుంటే అధికారులు కూడా వేగంగా పనులు చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల కోసం అన్ని జిల్లాల్లో ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రాలు, విజ యవాడలో 110 మందికి ఉచిత సివిల్స్ శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని, విద్యార్థులు శ్రద్ధతో చదువుకుంటే వారికి ఉద్యోగాలు ఇప్పించేందుకు రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు మంత్రి నారా లోకేష్ దేశ, విదేశాలు తిరిగి రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ సంస్థలు తెస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులు, యువతకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని తీరప్రాంత మత్స్యకార కుటుంబాల పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా 1977 అక్టోబర్ నెలలో ఈ పాఠశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1977 దివిసీమ ఉప్పెన పరిణామాల అనంతరం తీర గ్రామాల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 200 మంది పిల్లలను పాఠశాలలో చేర్చి వారికి విద్య నేర్పినట్లు తెలిపారు. అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ తీరప్రాంత మత్స్యకార కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపేందుకు ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో కూటమి ప్రభుత్వం రిసోర్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి విద్యార్థులకు అధునాతన విద్యా సదుపాయాలు సమకూర్చడం శుభ పరిణామం అన్నారు. మత్స్యకార విద్యార్థుల విద్యాభివృద్ధికి తన తండ్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు కన్న కలలు నేటికీ నిజమవుతున్నాయి అన్నారు. గొప్ప మానవతావాది, దేశంలో గొప్ప ఆదర్శనీయ ఐఏఎస్ అధికారి, పాలనా దక్షుడు ఎస్ఆర్ శంకరన్ గొప్పదనం నేటి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో అద్దె భవనాల్లో ఉన్న వసతి గృహాలకు స్థలాలు సమకూర్చి స్వంత భవనాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన రిసోర్స్ సెంటరును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున, అడిషనల్ డైరెక్టర్ డి.చంద్రశేఖర్ రాజు, జాయింట్ డైరెక్టర్ ఆర్.శ్రీధర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.రమేష్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఏ.దివ్య, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సర్పంచ్ నందిగం మేరీరాణి, తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య, ఎంఈఓ, హెచ్ఎం ఎస్.దుర్గా సాగర్, సీఐ కే ఈశ్వరరావు, ఎస్ఐ సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకీ రాంబాబు, నాయకులు ముురాల సుబ్బారావు, రావి రత్నగిరి, యార్లగడ్డ శ్రీనివాసరావు, దోకిపర్తి బాల కోటేశ్వరరావు, కూటమి నాయకులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరం చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరం చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సంబంధిత అధికారులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి స్కిల్ డెవలప్మెంట్ పై కొన్ని ఆదేశాలు ఇచ్చారని, వాటి అమలులో భాగంగా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఐటిఐ ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, ఏపీ పారిశ్రామిక మౌలిక వసతులు అభివృద్ధి కార్పొరేషన్ జోనల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తదితరులతో సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ప్రతి విద్యార్థికి అపార్ ఐడి జనరేట్ చేయాలని అన్నారు ప్రభుత్వ ఐటిఐ ప్రభుత్వ పాలిటెక్నిక్ తదితర విద్య సంస్థల్లో విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతోపాటు అడ్వాన్స్ కోర్సులు మీద తగిన అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ లో ఏఐ బ్రాంచీలలో ఏ ఐ అంశాలపై వీక్లీ శిక్షణ తరగతులు నిర్వహించేది షెడ్యూల్ రూపొందించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. జిల్లాలో అన్ని ప్రైవేట్ ఐటిఐ డిప్లమా విద్యాసంస్థల్లో కనీసం ఒక గంట స్కిల్ అవర్ నిర్వహించి ఓరియంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, వాటి ఫోటోలతో నివేదిక పంపాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు ఐటిఐ, పాలిటెక్నిక్ లను అడాప్ట్ చేసుకొని వారిలో స్కిల్స్ పెంపొందే విధంగా, అవసరమైన శిక్షణ ఇప్పించేలా, కృషి చేయాలి అన్నారు. గుడివాడ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ నోడల్ ప్రిన్సిపాల్ గా జిల్లాలోని ఇతర ప్రైవేటు ఐటిఐ విద్య సంస్థలను సమన్వయం చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాలలు ఎంతమందికి ప్లేస్మెంట్స్ ఇప్పించారు ఎంత మంది జాయిన్ అవుతున్నారు తదితర వివరాలు సమర్పించాలన్నారు. గత ఏడాది బ్యాచ్ తీసుకుని విశ్లేషణ జరగాలన్నారు. ఉపాధి కోసం ఎదురు చూస్తున్న వారు జాబ్ మేళాలలో ఎంపిక కాని వారిని పీఎం ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం కింద అవసరమైన శిక్షణ అందించి వారికి ఉపాధి కల్పించాలన్నారు. పీఎం విశ్వకర్మ స్కీం క్రింద గుర్తించిన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేస్తున్నారని, వీరిలో నైపుణ్య అప్ గ్రేడ్ కోసం శిక్షణ ఇచ్చే అవకాశాలు పరిశీలించాలన్నారు. ఓం క్యాప్ ప్రోగ్రాం క్రింద విదేశాలలో ఉపాధి కోసం వెళుతున్న వారు ఎలాంటి మోసాలకు గురికాకుండా మార్గదర్శనం చేస్తూ వారికి అవసరమైన శిక్షణ అందించి విదేశాలలో ఉపాధికి చర్యలు తీసుకోవాలన్నారు. సాంకేతిక విద్య చేసే వారందరూ నైపుణ్యం లో ఎన్రోల్ చేసుకునేలా చూడాలన్నారు. జిల్లాలో మెగా జాబ్ మేళాలు నిర్వహించుటకు ప్రణాళిక రూపొందించాలన్నారు ఎక్కువ కంపెనీలు వచ్చేలా చూడాలన్నారు వీటికి తగిన ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి నరేష్, జిల్లా ప్లేస్మెంట్ అధికారి మధు, గుడివాడ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ ఎల్ గౌరీ మణి, జిల్లా ఉపాధి కల్పన అధికారి విక్టర్ బాబు, సీడాప్ అధికారి సుమలత జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీపీఈఐలో విజయవంతంగా మొట్టమొదటి ప్లాక్ బ్రాకీథెరపీ చికిత్స



**విజయవాడ, మేజర్ న్యూస్ :** కంటి క్యాన్సర్ సంరక్షణలో విప్లవాత్మకంగా పేర్కొనే ఆంధ్రప్రదేశ్ లోని మొట్టమొదటి ప్లాక్ బ్రాకీథెరపీ ప్రక్రియను విజయవాడలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు విజయవంతంగా చేసారు. ఈ మేరకు కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్వీపీఈఐ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అనసూవ గంగూలీ కపూర్, ఆమె మల్టీ డిసిప్లినరీ బృందం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఒక చారిత్రాత్మక మైలురాయి గా ఇది ఒక వినూత్న ఆవిష్కరణ గా చెప్పారు. కంటి క్యాన్సరు చికిత్సలో ప్లాక్ బ్రాకీథెరపీ ఒక అత్యాధునిక ప్రక్రియ అన్నారు. ప్లాక్ బ్రాకీథెరపీ కొరొయిడల్ మెలనోమా, కొరొయిడల్ హెమన్జియోమా, రెటినల్ వాస్క్యులర్ ట్యూమర్స్,, ఇతర కంటి ఉపరితల ట్యూమర్ల వంటి ఇంట్రా ఆక్యులర్ ట్యూమర్లకొరకు ప్రధానంగా ఉపయోగించబడే ఒక అధునాతన చికిత్స అన్నారు. చిన్న లేదా మధ్యస్థ పరిమాణ ఇంట్రాఆక్యులర్ ట్యూమర్లలో కంటిగోళం ఉద్ధరణ లేదా లేజర్ ఫొటోకాగ్యులేషన్ లేదా దైహిక చికిత్సలవంటి మొదటి-శ్రేణి చికిత్సలు నిరూపయోగకరమైనప్పుడు రెటినోబ్లాస్టోమా రిఫ్రాక్టరీ కేసులలో దీనిని తరచుగా ఉపయోగిస్తారని తెలిపారు. 2020 సంవత్సరంలో మొదలుపెట్టి, మౌలిక సదుపాయాలు, జట్టు అభివృద్ధితో కూడిన, అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్ (ఎఈఆర్బి) కు అనుగుణంగా ఒక నాలుగు సంవత్సరాలపాటు రూపొందించిన ప్రక్రియను అనుసరించడం ద్వారా ఈ పద్ధతిని నిర్వహించడానికి సాధ్యమైందన్నారు. స్థానిక రేడియేషన్ ఆంకాలజిస్టులు విజయవాడ అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ కి చెందిన డాక్టర్ టి. క్రాంతి కుమార్, మణిపాల్ హాస్పిటల్ కి చెందిన డాక్టర్ రామకృష్ణ వి, రేడియేషన్ ఫిజిసిస్ట్ సురేష్ తమ సహకారాన్ని అందించారన్నారు. హైదరాబాద్ అపోలో క్యాన్సర్ హాస్పిటల్ లో రేడియేషన్ ఫిజిసిస్ట్ పద్మ గణేశన్, డైరెక్టర్, సీనియర్ ఆంకాలజిస్ట్ డా విజయ్ ఆనంద్ రెడ్డి మార్గదర్శకత్వం లో ఈ ప్రక్రియ విజయవంతంగా జరిగిందన్నారు.

# పీఎంఎఫ్ఎంఈ రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

## అర్హులైన వారు ఈ నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎస్ఈఈడీపీ), డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం కింద జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పథకం ద్వారా క్రెడిట్ లింక్డ్ సబ్సిడీతో చిన్నతరహా ఆహార ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్‌ను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా రిసోర్స్ పర్సన్స్‌గా నియమించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలానికి ఇద్దరు రిసోర్స్ పర్సన్లను రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పథకానికి అర్హులను గుర్తించడం, పథకం వివరాలు వివరించడం, డీపీఆర్‌ల రూపకల్పన, రుణాలను సమకూర్చడంలో సహాయం వంటి పనులు రిసోర్స్ పర్సన్లు నిర్వహిస్తారన్నారు. రిసోర్స్ పర్సన్లకు స్థిరమైన వేతనం కాకుండా ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని, పథకం కింద లబ్దిదారుడు బ్యాంకు రుణం పొందిన తర్వాత రూ. 10 వేలు, డీపీఆర్ ప్రకారం యూనిట్ స్థాపన, అధికారికత పూర్తయిన తర్వాత మరో రూ. 10 వేలు అందిస్తారని వివరించారు. 2024, నవంబర్ 1 నాటికి 21-30 ఏళ్లుండి, డిగ్రీ చదువుకున్న యువతీయువకులు రిసోర్స్ పర్సన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని, స్మార్ట్ ఫోన్ కలిగి ఉండటంతో పాటు ఇంటర్నెట్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లేదా నేచురల్ డెవలప్‌మెంట్ కార్యకలాపాల్లో అనుభవమున్న వారికి లేదా స్థానిక మండలాల వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హులైన వారు https://forms.gle/34TwTSQV8iSUMV8P6 లింక్ ద్వారా ఈ నెల 8వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8019099919లో సంప్రదించొచ్చని తెలిపారు.

# ఎంపిక చేసిన పాఠశాలల ఉపాధ్యాయులకు ఈఎండీపీ శిక్షణ







పామర్రు జనవరి 6 **మేజర్ న్యూస్ :** విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి నేర్పరితనంతో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు గాను ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం (ఈఎండీపి)లో భాగంగా సోమవారం కృష్ణాజిల్లా స్థాయిలో ఎంపిక చేసిన 40 పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. మచిలీపట్నంలోని మున్సిపల్ పార్కు బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లాలోని ఎంపిక చేసిన 40 పాఠశాలల నుండి ఒక ఉపాధ్యాయుడు వంతున ఈ శిక్షణకు హాజరయ్యారు. పాఠశాలల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈఎండిపి తరగతుల నిర్వహణ, ప్రాజెక్టులు తయారు చేయడంపై ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె. రామారావు ఆదేశాల మేరకు జిల్లాలోని మచిలీపట్నం, గుడివాడ ఉప విద్యాశాఖ అధికారులు శేఖర్ సింగ్, పద్మజారాణి ల చొరవతో ఆంధ్రప్రదేశ్ ఎస్ సిఇఆర్ టి అనుమతితో ఏ ఎం ఓ శ్యామ్, జిల్లా సైన్స్ అధికారి జాకీర్ ల సహకారంతో ఈఎండిపి జిల్లా మేనేజర్ భాను కిరణ్ జంపన ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. మాస్టర్ ట్రైనీలు నాంచారయ్య, కొల్లూరి రాణి లు హాజరైన ఉపాధ్యాయులకు శిక్షణను అందించి దిశానిర్దేశం చేశారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఈఎండిపి కార్యక్రమం పై విద్యార్థులకు తరగతులు తీసుకోవడం జరుగుతుందని ప్రతి శుక్రవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేవిధంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఈఎండిపి జిల్లా మేనేజర్ భాను కిరణ్ తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన పాఠశాలల ద్వారా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 1040 పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

# వితంతు పెన్షన్ సత్వరమే అందే విధంగా చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భర్త మరణానంతరం భార్యకు వితంతు పెన్షన్ సత్వరమే అందే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన వినతి పత్రం సమర్పించారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భర్త చనిపోయిన వెంటనే భార్యకు వితంతు పెన్షన్ అమలు కావట్లేదన్నారు. దీనివల్ల పెన్షన్‌తో బ్రతికే కుటుంబాల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సంబంధిత పెన్షన్ అమలు పరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సుబ్రమణ్యం గుర్తు చేశారు.

నవంబర్ నెల నుంచి జీ.వో అమలైనప్పటికీ, దరఖాస్తు చేసుకోవడానికి సైట్ అందుబాటులో లేదని సదరు సచివాలయ సిబ్బంది చెప్పడం గమనార్హం అన్నారు. పైన పేర్కొన్న అంశాలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని బీ.సీ సంక్షేమ సంఘం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగిందని సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో జన్ను గోవిందు, కోమటి శ్రీను, జోగి శివ, చేబోయిన కోటయ్య, ఎం.పవన్, కిరణ్, తదితర బిసి.నాయకులు పాల్గొన్నారు.

# బేయర్ ఏజి నుండి ఇథోక్సిసల్ఫ్యూరాన్ అసెట్స్‌ను కొనుగోలు చేసిన క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** వ్యవసాయ ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉన్న క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్, కొన్ని ఆసియా దేశాలలో విక్రయాల కోసం బేయర్ ఏజి నుండి క్రియాశీల పదార్థం ఇథోక్సిసల్ఫ్యూరాన్ యొక్క గ్లోబల్ కొనుగోలును ప్రకటించింది. ఈ సముపార్జన క్రిస్టల్ యొక్క 13వ వ్యూహాత్మక లావాదేవీగా, 2021లో ఇండియన్ కాటన్, పెరల్ మిల్లెట్, మస్టర్డ్ సీడ్ పోర్ట్‌ఫోలియోను కొనుగోలు చేసిన తర్వాత బేయర్ నుండి రెండవ కొనుగోలుగా గుర్తించబడింది. వరి కలుపు నాశిని మార్కెట్లో క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ నాయకత్వానికి మద్దతునిస్తూనే తమ ఈబీఐటీడీఏను 20 శాతం పెంచుతుంది. ఎథోక్సిసల్ఫ్యూరాన్ వరి, తృణధాన్యాల పంటలలో విస్తృత ఆకు జాతి కలుపు మొక్కలు, తుంగను సమర్థవంతంగా నియంత్రించడంలో ప్రసిద్ధి చెందింది. ఈ కొనుగోలు గురించి క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అంకుర్ అగర్వాల్ మాట్లాడుతూ, అధునాతన కలుపు నిర్వహణ పరిష్కారాలతో రైతులను బలోపేతం చేయడంలో ఒక అడుగు ముందుకు వేశామని అన్నారు.

# స్క్విడ్ గేమ్ సీజన్ 2తో సీగ్రమ్స్ రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ భాగస్వామ్యం




**విజయవాడ, మేజర్ న్యూస్ :** సీగ్రమ్స్ రాయల్ స్టాగ్, ప్రేక్షక అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నెట్‌ఫ్లిక్స్ వారి రికార్డ్ బ్రేకింగ్ సిరీస్ 'స్క్విడ్ గేమ్' రెండవ సీజన్ కోసం కొలాబరేట్ చేసింది. ఈ కొలాబరేషన్, రాయల్ స్టాగ్ వారి 'లివ్ ఇట్ లార్జ్' సిద్ధాంతాన్ని సునాయాసంగా మేళవించి, ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమందిని సమ్మోహితులను చేసిన అంతర్జాతీయ గ్లోబల్ కల్చరల్ ఒరవడిలో ప్రేక్షకులకు ఒక లార్జర్ దాన్ లైఫ్ అనుభవాన్ని అందించింది. ఈ కొలాబరేషన్‌ను గురించి పెర్నాడ్ రికార్డ్ ఇండియా మార్కెటింగ్ జనరల్ మేనేజర్ జోయ్‌దీప్ బసూరాయ్ మాట్లాడుతూ, స్క్విడ్ గేమ్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రేక్షకులకు, యావత్తు జనరేషన్‌కు లివ్ ఇట్ లార్జ్ అనుభవం, అనుభవైకమైన సామాజిక కరెన్సీని ఆఫర్ చేసేందుకు వీలు కల్పిస్తుందని పేర్కొన్నారు.

# ఎస్‌యూడీ లైఫ్ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్టార్ యూనియన్ దై ఇచి లైఫ్ ఇన్సురెన్స్ కో లిమిటెడ్ (ఎస్ యూడీ లైఫ్) ఈ కొత్త సంవత్సరంలో ఎస్ యూడీ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశం యొక్క శక్తివంతమైన మిడ్-క్యాప్ మార్కెట్ వృద్ధి సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి పాలసీదారులకు ఉత్తేజకరమైన అవకాశాన్ని అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి ప్రశాంత్ శర్మ చెప్పారు. మిడ్‌క్యాప్ కంపెనీలు నిరూపితమైన వ్యాపార నమూనాను కలిగి ఉంటాయని, అధిక వృద్ధికి ప్రధానమైనవి ఈక్విటీ మార్కెట్ల యాజమాన్యంలో తక్కువగా ఉంటాయన్నారు.. మిడ్ క్యాప్ సూచీలు అధిక అస్థిరతను ప్రదర్శిస్తున్నప్పటికీ, లార్జ్ క్యాప్ సూచీలతో పోలిస్తే అవి దీర్ఘకాలికంగా అధిక రాబడిని అందజేస్తాయన్నారు. ఎస్ యూడీ లైఫ్ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్, దాని 6-నెలల రీబ్యాలెన్సింగ్‌తో, బలహీనమైన వాటిని క్రమపద్ధతిలో తొలగిస్తూనే అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న స్టాక్‌లను హైలైట్ చేస్తుందన్నారు. ఈ రీబ్యాలెన్సింగ్ విధానం బలమైన రాబడిపై దృష్టి పెట్టడమే కాకుండా తక్కువ అస్థిరతను ప్రదర్శించే స్టాక్‌లకు రివార్డ్‌లను కూడా అందిస్తుందని చెప్పారు. ఈ ఫండ్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 మొమెంటం 50 ఇండెక్స్‌ను ట్రాక్ చేస్తుందని, ఇది రెండు శక్తివంతమైన పెట్టుబడి వ్యూహాలను మిళితం చేస్తుందని చెప్పారు.

# సౌత్ జోన్ చెస్‌కు కెయూ టీం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల చదరంగం పోటీలకు కృష్ణా విశ్వవిద్యాలయం పురుషుల జట్టు అర్హత సాధించింది. చెన్నై లోని వెల్ టెక్ డీమ్డ్ యూనివర్సిటీలో జరిగే చదరంగం పోటీలకు ఎంపికైన జట్టు సభ్యులను రెక్టర్ ఆచార్య ఎంవి బసవే స్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పి గోపి పాల్గొన్నారు.

# 9నుంచి కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవాలు

## ఎమ్మెల్యే చొరవతో ఉరుసు మహోత్సవానికి ప్రత్యేకంగా కాలినడక దారి ఏర్పాటు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఈనెల 9, 10,11 తేదీలలో ప్రఖ్యాత పుణ్య క్షేత్రం కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహోత్సవాలకు అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. ఉరుసు మహోత్సవానికి వచ్చే వృద్ధులు, వికలాంగు లు, మహిళలకు, పిల్లలకు ఇరుకుగా ఉన్న బ్రిడ్జి అసౌకర్యంగా ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చొరవతో వీటీపీఎస్ అధికా రులతో మాట్లాడి కాలినడక దారి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న వివిధ శాఖల అధికారులకు ఇప్పటికే ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచనలు చేసినట్లు తెలిపారు. ఉరుసు మహోత్సవ కమిటీ ఛైర్మన్ అల్తాఫ్ బాబా మాట్లాడుతూ ఉరుసు విజయవంతం చేయడా నికి సహకరిస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు, వీటీపీఎస్ అధికారులకు, స్థానిక నాయకులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా లక్షలాదిగా భక్తులు హాజరై బాబా వారి ఆశీస్సులు పొందాలని, మూడు రోజులపాటు భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, మాట్లాడు తూ అందరి విజ్ఞప్తి మేరకు కాలినడకన దారి ఏర్పాటు చేశామని, ఉరుసు మ హోత్సవానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ రమణ మూర్తి, ఉరుసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## పొదుపు సంఘాల సమైక్య సభ్యులతో సమీక్ష సమావేశం

### ఆర్థిక అభివృద్ధికై సూచనలు

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : మహిళల సాధికారదే లక్ష్యంగా పొదుపు సంఘాల అభివృద్ధికై నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదే శాల మేరకు సోమవారం 16 డివిజన్ రామలింగేశ్వర నగర్ కమ్యూనిటీ హాల్‌లో ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటనారాయణ, ఆర్పీలతో విక్టరీ టౌన్ లెవెల్ ఫెడ రేషన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళలు ఆర్థికం గా అభివృద్ధి చెందడం ఎలా, వారు తీసుకున్న లోన్లతో వారి కి ఉపాధి ఎలా కలుగుతుంది వంటి విషయాలపై చర్చించారు. విక్టరీ సమైక్య వారు వారు తీసుకున్న లోన్ల గురించి, పొదుపు గురించి ప్రభుత్వం వారి సంక్షేమ పథకాల గురించి సభ్యులతో చర్చించారు. ఈ సమావేశంలో విక్టరీ టౌన్ లెవెల్ ఫెడరేషన్ అధ్యక్షురాలు గాయత్రి, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ మీనాక్షి, విజయ వాడ నగరపాలక సంస్థ సి ఓ లు, పొదుపు సంఘాల ఆర్పీలు పాల్గొన్నారు.

## బొడ్డపాడులో పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం



పామర్రు జనవరి 6 మేజర్ న్యూస్ : పామర్రు నియో జకవర్గ పరిధిలోని తోట్లవ ల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో గల మండల పరి షత్ ప్రాథమికోన్నత పాఠశా లో సోమవారం పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు ఎం. జయరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ సర్పంచి మూడే శివశంకరరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ విజయ దుర్గారావు, ఉపాధ్యాయులు సుమలత, నాగబాబు, యోబు, దాత అగ్నిహోత్రం శ్రీనివాసమూర్తి లతో పాటు యాజమాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తిని పాఠశాల తరపున ఘనంగా సత్కరించారు.

## శ్రీకాకుళేశ్వర స్వామి హుండీ లెక్కింపు

ఘంటసాల, మేజర్ న్యూస్:మండల పరిధిలోని శ్రీకాకుళంలో వేంచేసి ఉన్న శ్రీకాకుళేశ్వర స్వామి (ఆంధ్రమహావిష్ణు) దేవాలయం హుండీ సోమవారం లెక్కించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి చెన్న కేశవరావు మాట్లాడుతూ మచిలీపట్నం దేవాలయ శాఖ తనిఖీ పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సమక్షంలో 15 నెలలకు గాను శ్రీకాకుళేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ 3,63,314/- రావటం జరిగిందన్నారు.

## పరికెల నాగేశ్వరరావు కి మాతృవియోగం



జి.కొండూరు మేజర్ న్యూస్ : మండలం వెల్లడం గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబ సభ్యులు పరికెల నాగేశ్వరరావు మాతృమూర్తి పరికెల కోటేశ్వరమ్మ తుది శ్వాస విడిచారు. ఈ విష యం తెలుసుకున్న మైల వరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు కోటేశ్వరమ్మ పార్థివ దేహాన్ని ఆదివారం మధ్యాహ్నం సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆమె పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంచి సమాజ ఇతివృత్తం ఉంటే, చిన్న సినిమా కూడా విజయవంతం

### ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : సినీ నిర్మాత కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముప్పు భిక్షపతి హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయానికి వచ్చి పరమేశ్వరుని దర్శనం చేసుకున్నారు. ఆధ్యాత్మిక సేవకు లు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, శంకర మల్లికార్జున శర్మ ఆయనను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రదర్శిస్తే ఆ సినిమా ఫ్లాప్ కావచ్చని మంచి కథా గమనం ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా చిన్న సినిమా అయినా పెద్ద సినిమాలకు పోటీగా నిలచి విజయం సాధిస్తుందని అటువంటి సినిమాలు తీయాలని సినిమా నిర్మాత, దర్శకులకు, సంగీత దర్శకులకు ఎస్.ఎస్.ఆర్. సూచించారు.

## ఘనంగా పెండ్యాల హజరత్ కుమారుల వివాహ వేడుక



నందిగామ, జనవరి 6, మేజర్ న్యూస్: పెండ్యాల మైనార్టీ నాయకులు హజరత్ కుమారుల వివాహ వేడుక సోమవారం నాడు పెండ్యాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ముస్తక్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ నాయకులు సలాం, అబుబకర్,సయ్యద్ కరిముల్లా తదితర నాయకులు హాజరై నూతన జంటలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అచ్చె మియా, నసీర్ పాషా, మునీర్, సాకీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కండి

### ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు జనవరి 6 మేజర్ న్యూస్ : పామర్రు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్ నమోదు కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు నియోజకవర్గంలో ఇప్పటివరకు చాలా తక్కువ సంఖ్యలో కేవలం 29,800మాత్రమే సభ్యత్వ నమోదు జరిగిందని, దీనికి తనతో పాటు నాయకులూ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఈ నియోజకవర్గం చిట్టచివరి ఐదు స్థానాల్లో ఉందని దీనిని మెరుగుపర చాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. సభ్యత్వ నమోదు ఎక్కువగా చేసిన గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు కూడా అధికంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేస్తున్న నిధులతో రానున్న కాలంలో గ్రామాల్లో చేపట్టబోయే సీసీ రోడ్లు పక్కా డ్రైన్‌ల నిర్మాణాలకు సంబంధించి నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. అంతేకాక నియోజకవర్గానికి వచ్చే ఇతర నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా ఈ నిధుల కేటా యింపులో సభ్యత్వ నమోదు ఎక్కువ చేసిన గ్రామాలకు ప్రత్యేక గుర్తింపుతో అధిక నిధులు కేటాయిస్తామన్నారు. వస్తువుల సభ్యత్వాన్ని రానున్న వారం రోజులలో కనీసం 50 వేలకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమ యం తక్కువగా ఉన్న కారణంగా రానున్న వారం రోజులపాటు నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలోనూ సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ల తనిఖీ 30కి వాయిదా



మొవ్వ (జనవరి 6) మేజర్ న్యూస్ : మం డలంలో దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమైన రోగులు, దివ్యాంగులుగా ప్రభుత్వం నుంచి పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల్లో అనర్హులను గుర్తించేందుకుగా ను రాష్ట్ర ప్రభుత్వం ఆరు నుంచి ఎనిమిదో తేదీ వరకు మూడు బృందాలుగా ఏర్పాటు చేసి పెన్షన్ల తనిఖీ కార్యక్రమం చేపట్టింది. ఈ నేపథ్యంలో సోమవారం తనిఖీ ప్రక్రియ ప్రారంభించాల్సి ఉండగా ప్రభుత్వం ఈనె ల 30వ తేదీకి పెన్షన్ల తనిఖీ కార్యక్రమం వాయిదా వేసినట్లు ఎంపీడీవో జె. విమాదేవి తెలిపారు. గ్రామ సచివాలయాల వారిగా మండలంలో తనిఖీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన మొవ్వ లో 7, పెదపూడిలో 8, కూచిపూడి లో 7, కోసూరులో 7, పెద్ద ముత్తేవిలో 3, అయ్యంకిలో 6, బట్ల పెనుమర్రు లో 3, చిన్న ముత్తేవి 2, వేముల మడ లో 2, కాజ 3, మంత్రి పాలెం లో 1, నిడుమోలులో 1 పెన్షన్ తనిఖీ చేయవలసి ఉందని ఎంపీడీవో తెలిపారు.

## వృద్ధులకు దుప్పట్లు పండ్లు, ఫలహారాలు పంపిణీ



జి.కొండూరు మేజర్ న్యూస్ : జి.కొండూరు గ్రామానికి చెందిన సోల రమేష్ తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యానగరం సీఎస్ఐ చర్చిలో పేదలకు దుప్పట్లు,పండ్లు ఫలహారాలు పంపిణీ చేశారు. ప్రముఖ మలేరియా వైద్యులు, పుణ్య దంపతులు సోల నారాయణ,గంగమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు సోలా రమేష్,రాజ్య లక్ష్మి కుటుంబ సభ్యులు పేదలకు దుప్పట్లు పండ్లు ఫలహారాలు జి కొండూరు ఎంపీటీసీ సభ్యులు కందుల యేసు రాజు యాదవ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు కందుల ఏసు రాజు యాదవ్ మాట్లాడుతూ తమ మేనత్త, మేన మామల జ్ఞాపకార్థం తన చేతుల మీదగా 30 మంది పేదలకు దుప్పట్లు, పండ్లు పలహారాలు ఈ నూతన సంవత్సరంలో నా చేతుల మీదుగా పంపిణీ చేయడం పట్ల తమకు గర్వకారకంగా, ఆనందదాయకంగా, సంతోషంగా ఉందనారు ఇది నా పూర్వజన్మ సుకృతం అని భావించనన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు తన మేనమామ, మేనత్తల జ్ఞాపకార్థంగా సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు ఎంపీటీసీ సభ్యులు కందుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి యు మోహన్ రావు, సంఘ పెద్దలు గరికపాటి చిన యేసు, సంఘ పెద్దలు సంఘస్తులు మహిళలు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోండి

**పామర్రు మేజర్ న్యూస్ :** రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగప రచుకోవాలని గ్రామ సర్పంచ్ కె.పూర్ణ కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం పమిడిముక్కల మండలం చోరగుడి గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సులో పాల్గొన్న సర్పంచ్ పూర్ణ కుమారి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని, వాటిని పరిష్కరిం చేందుకే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సులను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సదస్సులలో అర్జీలు అందించడం ద్వారా రైతులు తమ భూ సమస్యలను నిర్ణీత గడువు లోపు ఉచితంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కావున ఈ సదస్సులను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ సదస్సు లో తహసిల్దార్ కె.నవీన్ కుమార్, ల్యాండ్ రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ కె. ఏసుపాదం, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు, గ్రామ పరిపాలనాధి కా రి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ గ్రామసభలో వివిధ సమస్యలకు సంబంధించి రైతులు 9 అర్జీలను అధికారులకు అందించారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మం డలంలోని రామచం ద్రపురం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు చాట్ల కోటయ్య, జమలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు చాట్ల వీరాస్వామి (విశ్రాంతి బిసి వెల్ఫేర్ ఆఫీసర్) ఉచితంగా అందించిన స్టడీ మెటీరియల్ ను స్థానిక ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదివిస్తానన్నారు. మెటీరియల్ అందించిన వీరస్వామి కు అభినందించారు. పదవ తరగతిలో క్లాస్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి 5000 ప్రో త్సాహక బహుమతి ఇస్తానని వీరస్వామి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియా, హెచ్ఎం సాయిబాబా, పలువురు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యం



**ఘంటశాల, మేజర్ న్యూస్:** సంపూర్ణ ఆరోగ్యమే మహాభాగ్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమన వేణుగోపాలరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని గోగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “కిశోరి వికాసం” కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంపూర్ణమైన ఆహారమే ఆరోగ్యానికి మేలన్నారు. ఏఎన్ఎం జె.శ్రీ వాణి మాట్లాడుతూ బాల బాలికలకు లింగ వివక్షత, నాణ్యమైన విద్య, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుండి రక్షణ, మానవ అక్రమ రవాణా, ఆత్మ రక్షణ, నైపుణ్యం, ఉపాధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పీ టి.కళ్యాణి, చినకళ్ళేపల్లి ఏఎన్ఎం బి.కుసుమకుమారి, జి.ఎం.ఎస్.కె వి.స్వాతి, చిన కళ్ళేపల్లి అంగన్వాడీ కార్యకర్త సిహెచ్.సునీత, గోగినేనిపాలెం అంగన్వాడీ కార్యకర్త ఎం.సునీత పాపవినాశనం కార్యకర్త ఎం.వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యా యినిలు డి.ఎల్.వి.బిజిలిరాణి, పి.నాగమణి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డపై నూజివీడు టీడీపీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు



### మాజీ ఎమ్మెల్యే వంశీ అనుచరులకు మంత్రి పార్థసారథి కార్యాలయంలో ఏమి పని?

### గన్నవరం నియోజకవర్గ టీడీపీ నేతలు

**గన్నవరం, జనవరి 6, మేజర్ న్యూస్ :** నిజాన్ని గ్రహించకుండా ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పై నూజివీడు నియోజకవర్గం టిడిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయాడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం గన్నవరం లోని టీడీపీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం(బోస్), టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు, గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమా, బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వంశీ అనుచరులకు నూజివీడు తెలుగుదేశం ఎమ్మెల్యే, మంత్రి పార్థసారథి కార్యాలయంలో ఏమి పని..? అని ప్రశ్నించారు. గన్నవరం నియోజకవర్గంలో టిడిపి నాయకులు కార్యకర్తల పై దాడులు చేసి, అక్రమ కేసులు పెట్టిన వారితో నూజివీడు ఎమ్మెల్యే సత్సబంధాలు ఎందుకు పెట్టుకుంటున్నారని..... కాంట్రాక్టులు ఎందుకు ఇస్తున్నారని నిలదీశారు. నూజివీడు నియోజక వర్గం ముసునూరు మండలం చినబోయిన పల్లి క్వారి బిల్లులు చూపించి తిరువూరు నియోజకవర్గం కొండ పరవ నుండి అక్రమంగా గ్రావెల్ ను ఉమ్మడి కృష్ణా జిల్లాలో వివిధ ప్రాంతాలకు తరలించి అమ్మడం నిజం కాదా అని ప్రశ్నిస్తూ దానికి సంబందించిన వే-బిల్లులను మీడియా కు చూపించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు వంశి, కొడాలి నాని లారీలను రంగులు మారుస్తూ అక్రమ క్వారీలకు తిప్పుతున్నారని.. ఈ లారీలను రెవెన్యూ అధికారులు సీజ్ చేస్తే మంత్రి పార్థసారథి కార్యాలయం నుండి ఫోన్ చేసి వదిలేయాలని అదేశాలు ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో తమను నియోజకవర్గంలో అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసి అక్రమ కేసులు పెట్టి హింసించిన వారకి నూజివీడు లో కాంట్రాక్టులు ఇచ్చి, పెద్దవారిని చేసి తిరిగి తమ పైకి ఉసిగొలుపుతారా...? అంటూ ప్రశ్నించారు. మొన్నటి వరకు ఆగిరిపల్లి మండలం రావిచెర్ల లో నల్లగట్టు అక్రమ మైనింగ్ జరగలేదా అని నిలదీశారు. మీకు ఏదైనా తెలియకపోతే మమ్మల్ని అడిగి తెలుసుకోవాలని నూజివీడు టీడీపీ నేతలకు సూచించారు. మీరు రమ్మన్నా మేము వస్తాం మీరు వస్తా అన్న పర్వాలేదు అని అన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నిజాయితీకి నిలువెత్తు ప్రతిరూపమని ఏమాత్రం అవినీతికి చోట లేకుండా పరిపాలన చేస్తుంటే మీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పెద్ద మనసుతో మీరు అడగకుండానే ఆరు సంఘాలు ఉన్న నున్న డిస్టిబ్యూటరీ కమిటికి కేవలం ఒక్క సంఘం ఉన్న నూజివీడు నియోజక వర్గం బోద్దనపల్లి నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పు వెంకట్రావ్ కు వైస్ చైర్మన్ గా, బాపులపాడు డిస్టిబ్యూటరీ కమిటిలో ఎడు సంఘాలు ఉండగా కేవలం ఒక సంఘం ఉన్న నూజివీడు నియోజకవర్గం ఈదులగూడెంకు చెందిన గంపా పంగిడేశ్వరరావు కు వైస్ చైర్మన్ గా అవకాశం ఇచ్చామని కానీ బాపులపాడు మండలం రేమల్లె నీటి సంఘంలో 7 టిసిలు గన్నవరం కు, 5 టిసి లు నూజివీడు నియోజకవర్గానికి ఉండగా ఎన్నిక రోజున మంత్రి పార్థసారథి ఎలక్షన్ అఫీసర్ పై ఓత్తిడి పెట్టి నియోజకవర్గ శాసనసభ్యుడు యార్లగడ్డ వెంకట్రావ్ కు ఒక్క మాట కూడ చెప్పకుండా రెమల్లె నీటి సంఘానికి నూజివీడు కు చెందిన వ్యక్తిని అధ్యక్షుడిగా ఎలా ఎన్నిక చేశారని ప్రశ్నించారు.

దానిపై శాసనసభ్యులు వెంకట్రావ్ గట్టిగా ప్రశ్నించగా తనకు ఈ విషయం తెలియదని ఎన్నికైన అభ్యర్థి తో రాజీనామా చేయిస్తానని చెప్పడం వాస్తవం కాదా అని నిలదీశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా అదే వైసీపీలో మీ ఎమ్మెల్యే పార్థసారథి, ప్రస్తుత మా ఎమ్మెల్యే వెంకట్రావు ఉన్నారని మహిళా అని చూడకుండా నారా భువనేశ్వరి ను నోటికి ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిడితే పార్థసారథి ఏమైనా స్పందించారా అన్నారు. కానీ యార్లగడ్డ వెంకట్రావు పార్టీలకు అతీతంగా స్పందించి మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్దతి కాదని, మీడియా ముందుకు వచ్చి చెప్పారని గుర్తు చేసారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అమెరికా లో ఎంతో కష్టపడి సంపాదించిన రూ.120 కోట్లు ఖర్చు పెట్టి గన్నవరం నియెజక వర్గాన్ని అహో రాత్రులు కష్టపడి అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఓర్వలేని కొంత మంది నీచ రాజకీయాలకు తెగబడుతున్నారని అన్నారు. నూజివీడు టీడీపీ నేతలు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని హితవు పలికారు. ఈ ప్రతికా సమావేశంలో నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, పుట్టా సురేష్, గండేపూడి నితీష్ కుమార్, ముక్కపాటి చైతన్య, రఘు తదితరులు పాల్గొన్నారు.



## ఫారూఖ్ షిబ్లీకి ఉరుసు మహోత్సవ ఆహ్వానం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ విచేయాలని ఆహ్వానించిన కమిటీ సభ్యులు.కొండపల్లి పట్టణంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428వ ఉరుసు మహోత్సవాలు జనవరి 9,10,11 తేదీలలో జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా రావాల్సిందిగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ ఆహ్వానం అందించారు. విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో కమిటీ సభ్యులు కలిశారు.ఈ మహోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని, వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసేందుకు మైనారిటీ మంత్రివర్యులు పెద్దలు ఎం ఎం డి ఫరూక్ తప్పకుండా అధికారులకు తగు సూచనలు ఇస్తారని, మహోత్సవం విజయవంతం అవటానికి తన వంతు కృషి అందిస్తానని, మైనారిటీ మంత్రి అలాగే మైనారిటీ సలహాదారులు, పోలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ కచ్చితంగా ఉరుసు మహోత్సవంలో పాల్గొనేలా చూస్తానని కమిటీ సభ్యులకు, అల్తాఫ్ బాబా కి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ సభ్యులు మహమ్మద్అఫ్సర్, షేక్ మహబూబ్ సుభాని, బాషా తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవికి సారే సమర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ గీతా మం దిరంలో వేంచేసి ఉన్న శ్రీ గోదాదేవి అమ్మవారికి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అ మ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకారాలు నిర్వహించగా, భక్తులు వివిధ రకాల పూలు, పండ్లు, మిఠాయిలు, చలిమిడి, పండ్ల రసాలు, పానకాలతో అమ్మవారికి సారే సమర్పించారు. అనంతరం భక్తులు ఆలపించిన అమ్మవారి భక్తి గీతాలు, కోలాట ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ అర్చక స్వామి దీవి నరసింహమూర్తి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. లక్ష్మీ తాయారమ్మ, అన్నపూర్ణ, అశ్విని, రాధా తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.

## పుదుచ్చేరి సీఎంను కలిసిన మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**మోపిదేవి మేజర్ న్యూస్:** పుదుచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం జాతీయ రహదారి-216 మీదుగా ప్రయాణం చేస్తూ కృష్ణాజిల్లా మోపిదేవిలోని ఎస్-విహార్ హోటలులో భోజన విరామం కోసం ఆగిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఎస్ - విహార్ హోటల్ చైర్మన్ రాజులపాటి ప్రసాద్ దంపతులు, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జనసేన నాయకులు గుడివాక శివరావు పాల్గొన్నారు.

# ఘనంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ 78వ వ్యవస్థాపక దినోత్సవం






**విజయవాడ మేజర్ న్యూస్ :** బిఐఎస్ దేశానికి సేవ చేయడంలో 77 అద్భుతమైన సంవత్సరాలను పూర్తి చేసుకుని, 78వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో బిఐఎస్ తన 78వ ఫౌండేషన్ డే – 2025 కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, లీగల్ మెట్రాలజీ, కంట్రోలర్, ఆహార & పౌర సరఫరాల శాఖ, వినియోగదారుల వ్యవహా రాలు, ప్రభుత్వ ఎక్స్-అఫీషియో కార్యదర్శి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ జి. వీరపాండియన్ హాజరయ్యారు. తన ప్రారంభోపన్యాసంలో, 77 సంవత్సరాల పాటు సేవలందించిన బిఐఎస్ దేశానికి 78వ సంవత్సరానికి చేరుకున్నందుకు అభినందనలు తెలిపారు. నాణ్యత యొక్క ప్రాముఖ్యత, దాని ప్రభావం మొత్తం పరిశ్రమపై తన కాలమంతా ఉదహరించారు. ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయితీల కొరకు ప్రమాణాలు, నాణ్యత-సెన్సిటైజేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించడానికి బిఐఎస్ యొక్క ప్రయత్నాలు మొదలైనవి. బిఐఎస్ రాష్ట్ర, జిల్లా స్థాయిలలో కూడా ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. ఆయన ప్రసంగాన్ని ముగించిన సందర్భంగా నేటి పారిశ్రామికవేత్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బిఐఎస్ ఎఫ్/ సీనియర్ డైరెక్టర్ & హెడ్ సైంటిస్ట్ ఎంఎజె.వినోద్ మాట్లాడుతూ "నాణ్యత అనేది ఒక కొలమానం మాత్రమే కాదు-అది నిబద్ధత, జీవన విధానమని, ఇది విశ్వాసానికి పునాదిని ఏర్పరుస్తుంది, పురోగతికి ఆజ్యం పోస్తుంది, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని, ప్రతి రంగంలో నాణ్యత ప్రజా సంక్షేమాన్ని పెంచుతుంది, పారిశ్రామిక పోటీతత్వాన్ని బలపరుస్తుంది, నిర్మిస్తుందని శాశ్వత విశ్వాసం అన్నారు.

పరిశ్రమలు, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో బిఐఎస్ కీలక పాత్ర పోషిస్తోందని ఎం.వి. రమాకాంత్ సాగర్, సైంటిస్ట్ డి & జాయింట్ డైరెక్టర్, బిఐఎస్ శాస్త్రవేత్త-సి, బిఐఎస్ డిప్యూటీ డైరెక్టర్ డి. వివేక్ వర్ధన్ రెడ్డి, సంవత్సరాలుగా బిఐఎస్ యొక్క విజయవంతమైన ప్రయాణం యొక్క మైలురాళ్ళు, విజయాల గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఏపీ ఐఐటీ నూజివీడు విద్యార్థులకు అవార్డు ప్రదానోత్సవం జరిగింది. బిఐఎస్-క్వెస్ట్ ఆన్ ఇండియన్ స్టాండర్డ్స్ కాంపిటీషన్‌లో బిఐఎస్ కోఆర్డినేటర్ బి.నీరజ సత్య, నుజ్విద్ ప్రోత్సాహంతో బహుమతులు గెలుచుకున్నారు. బిఐఎస్ స్టాండర్డ్ క్లబ్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రదర్శించారు. బిఐఎస్ శాస్త్రవేత్త డి అండ్ జాయింట్ డైరెక్టర్ కె.సాయి కౌశిక్ ధన్యవాదాలతో వేడుకలు ముగిశాయి. ఈ రోజు నిజంగా నాణ్యత, ప్రమాణాల పట్ల ప్రతిబింబం, జ్ఞాపకం, ప్రేరణ యొక్క సందర్భంగా పనిచేసింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్య అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో వైద్య ఆరోగ్య, రహదారులు భవనాలు శాఖల అధికారులతో ప్రభుత్వ ఆసుపత్రులు, పీ హెచ్ సీ లలో వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పన, సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు జిల్లాలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి మెరుగైన వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. పీహెచ్సీలలో అధిక మొత్తంలో డెలివరీలు జరిగేలా చూడాలన్నారు. కాలం చెల్లిన మందులను (డ్రగ్స్) గుర్తించి విడిగా నిర్వహిస్తూ రిజిస్టర్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బయోమెడికల్ వ్యర్థాల సేకరణకు రంగు కవర్లు కలిగిన చెత్త బుట్టలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. కృత్తివెన్ను మండలం, లక్ష్మీపురం గ్రామంలో ఉన్న పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూల్చివేసి దాని స్థానంలో నూతన భవన నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ఎదురుమొండి, సొర్లగొంది పరిధిలోని పీహెచ్సీలో వైద్య అధికారులు, సిబ్బంది నివాస గృహాల (క్వార్టర్స్) నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డిస్టిక్ సెలక్షన్ కమిటీ స్థాయిలో భర్తీ చేయగలిగే ఖాళీ పోస్టులను గుర్తించి వాటి భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు వెంటనే మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేడియాలజీ, గైనకాలజీ వైద్యులతోపాటు రేడియో, ల్యాబ్ టెక్నీషియన్ల సిబ్బంది ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత వాహనానికి విశ్రాంత డ్రైవర్ను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, నేషనల్ హెల్త్ మిషన్ నోడల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేష్, ఇమ్మ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రేమ్ చంద్, ఆర్ అండ్ బీ ఈఈ లోకేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానవతా వాదులుగా ఎదగాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే, బిఆర్.అంబేద్కర్, స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ తదితర మహనీయుల జీవితాలు విద్యార్థులకు స్ఫూర్తి కావాలనీ, ఉన్నత విద్యావంతులు కావటంతోపాటు మానవతావాదులుగా ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. హైదరాబాద్ లో స్థిరపడి వ్యాపారవేత్త, చల్లపల్లికి చెందిన రామిశెట్టి ఫణికృష్ణ ఆర్థిక సహకారంతో చల్లపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 413 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు దాచుకునే ఫోల్డర్స్ పంపిణీ, వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు కృషి చేస్తే ఎంతో ఎత్తుకు ఎదగవచ్చునీ, ఎదిగిన తర్వాత మూలాలు మర్చిపోరాదని తెలిపారు. మందలో ఒకడిలా కాకుండా వందలో ఒకడిలా ఉండాలన్న స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఉపాధి కోసం విద్య కాకుండా విద్య ద్వారా జ్ఞానం, వినయం రావాలన్నారు. చదువులో ఎంతటి ప్రథమ శ్రేణిలో ఉన్నా, నైతికతలో ఉన్నతస్థానంలో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నిభాషలు నేర్చుకున్నా మాతృభాషను మరువరాదనీ, భాష సాంస్కృతిక వారసత్వాన్ని అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ విద్యార్థులు పరిపూర్ణ మానవతావాదులుగా, సమాజాన్ని తీర్చిదిద్దే వ్యక్తులుగా తయారుకావాలనీ, అందుకు ప్రభుత్వ విద్యావిధానం దోహదపడాలని బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. సాధారణ తాపీ మేస్త్రి కొడుకు జీవితంలో స్థిరపడి ఉన్నతస్థానానికి చేరుకుని తన మూలాలు మరిచిపోకుండా ప్రభుత్వ విద్యార్థులకు తనవంతు సహకారాన్ని అందిచంటం అభినందనీయని దాత రామిశెట్టి ఫణికృష్ణను అభినందించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నన్నయ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఎం.ముత్యాలనాయుడు, యువనేత మండలి వెంకట్రామ్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు, విశ్రాంత ఎమ్మీవో వేమూరి మురళీకృష్ణ, షేక్ నబీఘోరి, బొందలపాటి వీరబాబు, తమ్మన సతీష్ కుమార్, యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మాజీ ఉపకులపతి ముత్యాలనాయుడు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగించారు.



## హెల్మెట్ ప్రతి ఒక్కరు ధరించాలి

**రెడ్డిగూడెం: జనవరి 6, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెంలో హెల్మెట్ లేకుండా రోడ్లపైకి ప్రవేసిస్తే వాహనాలు సిజ్ చేస్తామని వాహనచోదకులకు రెడ్డిగూడెం, ఎస్సై, బి.మోహనరావు హెచ్చరించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, రెడ్డిగూడెం, మిట్టగూడెం సెంటర్ లో సోమవారం సాయంత్రం హెల్మెట్ వాడకంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులకు హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయోజనాలను, ఎస్సై తెలియజేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. ఇందులో భాగంగా, రెడ్డిగూడెం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోకవరపు.



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి, చిరు వ్యాపారుల సమస్యలు, పేద విద్యార్థుల విద్యకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా నిధులు తీసుకువచ్చి ఆదుకోవడం తన బాధ్యతని ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోకవరపు సునీల్ హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య రాష్ట్ర డైరెక్టర్గా ఎన్నికైన సునీల్ ని ఆర్యవైశ్య సంఘాలు, ఆర్యవైశ్య యువకులు గుడివాడ బంటుమిల్లి రోడ్డులోని భవనంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు తిరువీధి సుబ్బారావు, బెజవాడ బజేశ్వరరావు, కృష్ణ ప్రసాద్, కొల్లి పవన్, శ్రీనివాస్, సుబ్బారావులు మాట్లాడుతూ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు సహకారంతో గోకవరపు సునీల్ కు రాష్ట్ర కార్పొరేషన్ చోటు కల్పించడం అదృష్టమన్నారు. ఆర్యవైశ్యుల్లో ఎంతోమంది పేదలు ఉన్నారని వారికి వ్యాపారం నిర్వహించుకోవడంలో బ్యాంకులు ద్వారా రుణాలు పరిశ్రమంలో ఉద్యోగాలు ఉన్నత విద్యకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



**రెడ్డిగూడెం: జనవరి 6, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు రెడ్డిగూడెంలో సిమెంట్ రోడ్డు పనులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలుగుదేశం నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు . ప్రజల కోసం ఈ రోడ్డు ఉపయోగపడుతుందని, రోడ్డు నిర్మాణం ద్వారా గ్రామ ప్రజలకు రవాణా సౌలభ్యం కలుగడమే కాకుండా, అభివృద్ధి దిశగా రెడ్డిగూడెం యాదవ బజార్ లో కీలక ముందడుగు పడిందనీ అన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు కృతజ్ఞతలను తెలిపారు , భవిష్యత్తు అభివృద్ధికి రోడ్లు శుభప్రదమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పైడిమల్ల కిరణ్ కుమార్ రెడ్డి, చాట్ల చంద ,మల్లాది పోతురాజు ,పవన్, బాలకృష్ణ రమేష్ రెడ్డి, సోమేశ్వరావు, వెంకటేశ్వరరావు, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతంగా ప్రదర్శించబడుతున్న పాలీ టెక్ ఫెస్ట్ 2024-25





**విజయవాడ, జనవరి 6, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో సాంకేతిక ప్రతిభను వెలికితీసి, వారిని వినూత్న ఆవిష్కరణల వైపు నడిపించడానికి రాష్ట్ర స్థాయి పాలీ టెక్ ఫెస్ట్ లు ఎంతగానో దోహద పడతాయని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు జి.గణేష్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించే సాంకేతిక ప్రదర్శన పాలీ టెక్ ఫెస్ట్ 2024–25" స్టేట్ మీట్ ను విజయవాడ ఎస్–ఎస్. కన్వెన్షన్ హాల్ లో సోమవారం సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు జి.గణేష్ కుమార్, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.గణేష్ కుమార్ మాట్లాడుతూ టెక్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ "ఈ సాంకేతిక ప్రదర్సన 2018 సంవత్సరం లో ప్రారంబించడం జరిగిందని, డిప్లొమా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించడం జరగుతుందని తెలియజేసారు. గత డిసెంబర్‌లో వారం రోజుల పాటు, ప్రాంతీయ టెక్ ఫెస్ట్ లు పూర్వపు 13 జిల్లాల ప్రధాన కార్యాలయాలలో నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా 1302 ప్రాజెక్టులు ప్రదర్శించబడితే, ప్రతి ప్రాంతం నుండి 15 నుంచి 20 ప్రాజెక్టులను ఎంపిక చేయగా మొత్తంగా 249 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయబడ్డాయని ఆయన తెలిపారు. విజేత ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, నిస్పక్షపాతంగా నిష్ణాతులైన అధ్యాపకులు, వ్యవస్థాపకులు, టెక్నోక్రాట్స్ ద్వార చేయబడుతుందని తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో పోటీని తట్టుకుని విజేతగా ఎన్నికవడం ఎంత కష్టమో, రాష్ట్ర స్థాయి పోటీని తట్టుకుని విజేతగా నిలవడం మరింత కష్టమని, ఈ స్థాయి వరకు చేరుకున్న విద్యార్థులను, పరికరాలను తయారుచేయడంలో వారికి సహకరించిన డిప్లొమా అధ్యాపకులను జి.గణేష్ కుమార్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సమాజానికి ఉపయోగపడే నాణ్యమైన పరికరాలను తయారుచేయాలనీ, ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న సాంకేతిక విభాగం ప్రధాన కార్యదర్శి, కోన శశిధర్ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ ప్రదర్శనలో భాగంగా 243 ప్రాజెక్టులను 124 స్టాళ్ళలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులను ఐఓటీ, డ్రోన్స్, సౌరశక్తి, రిమోట్ సెన్సింగ్, ఏఐ, ఆర్ఎఫ్, బ్లూటూత్ వంటి అత్యాధునిక సాంకేతికల సహాయంతో తయారుచేయడం జరిగింది. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను డైరెక్టర్ జి.గణేష్ కుమార్ పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడుతూ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ యొక్క ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన పరికరాలు, వాటి పని తీరు, వాటిని ఏర్పాటు చేయడం లో గల ముఖ్య ఉద్దేశ్యాన్ని అడిగి తెలుసుకుంటూ 33/11 కె.వి. సబ్ స్టేషన్ మోడల్ ను పరిశీలించారు. విద్యార్థుల ప్రదర్శనలో భాగంగా నదిపై ఏర్పాటుచేసిన బ్రిడ్జ్ నాలుగు వైపులా రోడ్డును కలిపేలా తిప్పేలా చేసిన ప్రాజెక్టు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ ఈవెంట్ లో భాగంగా 13 అత్యుత్తమ ప్రాజెక్టులకు బహుమతి అందచేస్తామన్నారు.రానున్న రోజుల్లో టెక్ ఫెస్ట్ కు మరింత ప్రోత్సాహం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి వి.పద్మ రావు, జాయింట్ డైరెక్టర్, జె.సత్యనారయణ మూర్తి, ఏయూ రీజినల్ జాయింట్ డైరెక్టర్, కాకినాడ, ఏ.నిర్మల కుమార్ ప్రియ ఎస్.వి.యు. రీజినల్ జాయింట్ డైరెక్టర్, జి.వి. రామచంద్ర రావు, కార్యదర్శి (ఎఫ్ఎసి) ఎస్.బి.టి.ఇ.టి, ఇతర ప్రముఖులు, అధ్యాపకులు హాజరయ్యారు.

# పట్టణ రహదారుల గుంతల పూడ్చివేత

**నందిగామ, జనవరి 6, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య వారి ఆదేశముల మేరకు నందిగామ పట్టణ పరిధిలో ఉన్నటువంటి 90 సి.సి. రోడ్ల గుంతలను గుర్తించి పూడ్చటం జరిగిందని కమిషనర్ రమణ బాబు తెలిపారు. సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ప్రస్తుతము ఈ రోజు నుండి బి. టి. రోడ్లకు సంభంధించిన గుంతలను పూడ్చవేత కార్యక్రమము గాంధీ సెంటర్ నుండి ప్రారంభించటం జరిగింది.ప్రధాన రహదారులు పూర్తి అయిన పిదప పట్టణములోని అంతర్గత రహదారుల రోడ్డు మీద ఉన్న గుంతలను పూడ్చటం జరుగునని ఈ కార్యక్రమము 7 రోజులలో పూర్తి చేయుటకు ప్రణాళికా తయారుచేసుకొన్నాము. ప్రధాన రహదారుల వెంట ఉన్న గుంతలను పూడ్చే సమయములో కొంత మేర ట్రాఫిక్ అంతరాయములు కలుగునని వాటిని పోలీసు సిబ్బంది వారి సహాయముతో క్లియర్ చేయించుచున్నాము. సంక్రాంతి నాటికి స్థానిక శాసన సభ్యులు తంగిరాల సౌమ్య వారి ఆదేశముల మేరకు నందిగామ పట్టణములో



ప్రధాన రహదారుల మీద,అంతర్గత రహదారుల మీద ఏ విధమైనటువంటి గుంతలు లేకుండా చేయుటకు ప్రయత్నిస్తున్నాము. కావున ప్రజలందరూ కూడా సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

# సీనియర్ పాత్రికేయులు కాగిత రాంబాబుకు ఘనంగా సన్మానం

**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొపెషనల్ అసోసియేషన్ పెడన నియోజకవర్గం కార్యదర్శి కాగిత రాంబాబు కు, కృష్ణా జిల్లా జనరల్ సెక్రటరీ వక్కపాటి శివ ప్రసాద్ కు దుస్సాలువతో ఘనంగా సన్మానం చేసిన సీనియర్ పాత్రికేయులు సి హెచ్ మల్లికార్జున్, దుసనపూడి రాంప్రసాద్, ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరు అయిన కృష్ణా జిల్లా ఏపీఎంపిఏ ఉపాధ్యక్షులు పుట్టి కృష్ణా ప్రసాద్. ఈ సందర్బంగా కాగిత రాంబాబు, వక్కపాటి శివ ప్రసాద్ మాట్లాడుతూ తమకు ఈ బాధ్యత అందించిన రాష్ట్ర ఏపీ ఎంపిఏ అధ్యక్షులు వీర్ల రాములు యాదవ్ కు, కృష్ణా జిల్లా ఏపీ ఎంపిఏ అధ్యక్షులు మత్తి శ్రీకాంత్ కు, కృష్ణా జిల్లా ఏపీఎంపిఏ ఉపాధ్యక్షులు పుట్టి కృష్ణా ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ లకు నివాస స్థలాలు, ప్రైవేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్ట్ లా కుటుంబం లోని విద్యార్థిని, విద్యార్థులకు పీజు రాయితీ, అర్హులైన జర్నలిస్ట్ సోదరులకు ఆక్రీడేషన్ కార్డుల విషయంలో యిప్పటికే సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ ఐఏఎస్, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ లకు మెమోరాండం అందించి పాత్రికేయుల హక్కుల సాధనే లక్ష్యంగా ప్రతి రోజు పోరాటం చేస్తూ, ఏపీఎంపిఏ యూనియన్ ఫలితాలు సాధిస్తుంది అని, పెడన నియోజకవర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్, మచిలీపట్నం



ఎంపీ వల్లభనేని బాలసౌరి కూడా నియోజకవర్గం లోని అర్హులైన జర్నలిస్ట్ లకు నివాస స్థలాలు అతి త్వరలో అందిస్తానని హామీ యిచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కడపాల నాగ ఈశ్వర్, దాసరి జోజిబాబు, ఏనుముల కొండా తదితరులు పాల్గొన్నారు.



## విద్యతోపాటు వ్యాయామం, క్రీడలు ఎంతో ప్రాధాన్యం

**పెడన, మేజర్ న్యూస్ :** పాఠశాలల్లోనూ, కళాశాలలోనూ విద్యను అభ్యసించే విద్యార్థిని, విద్యార్థులకు విద్య తో పాటు ప్రతి విద్యార్థి వ్యాయామం, క్రీడలు ఎంతో అవసరమని ఇంటర్మీడియట్ విద్య విశ్రాంత జిల్లా అధికారి, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు మట్ట రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన పట్టణంలో గల శ్రీ బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూలుకు కంప్యూటర్, ప్రింటర్స్ స్కానర్ను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా తొలుత బట్ట జ్ఞాన కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ ఆయన్ను ఘనంగా సన్మానించారు. అంతేగాక పాఠశాలకు అవసరాలకు కావలసిన వస్తువులను తానే గుర్తించి ఉచితంగా అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పెండింగ్ చలానాల రికవరీపై స్పెషల్ డ్రైవ్




**నందిగామ, జనవరి 6, మేజర్ న్యూస్:** కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఏసిపి తిలక్ సీఐ వైవి ఎల్ నాయుడు వారి సిబ్బందితో నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చలానాలు రికవరీ చేశారు.ఏసిపి తిలక్ మాట్లాడుతూ మీ వాహనాలపై ఏమైనా చలానాలు పెండింగ్ ఉన్న యెడల తక్షణమే పెండింగ్ చలానాలను మీ సేవ ద్వారానో ఫోన్ పే ద్వారానో తక్షణమే చెల్లించాలని అలా చెల్లించని వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పోలీస్ సిబ్బంది మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు



**విసన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. వేమిరెడ్డిపల్లి తండాలో 600 లీటర్ల బెల్లం ఊట, విసన్నపేట లోని రాజీవ్ నగర్. తేలికలకుంట చెరువు సమీపంలో 400 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999